ప్రజాశక్తి
ఆదివారం 25 ఫిబ్రవరి, 2024



నేడు 'నాగలీ ఆయుధమే' పుస్తక పరిచయ సభ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 9.30 గంటలకు ప్రముఖ కవి, సృజన క్రాంతి పత్రిక సంపాదకులు కొమ్మవరపు విల్సన్‌రావు కవితా సంపుటి నాగలీ ఆయుధమే పుస్తక పరిచయ సభ నిర్వహిస్తున్నట్టు సాహితీ స్రవంతి కన్వీనర్ కె.శ్రీనివాసు, కవి కంచరాన భుజంగరావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు కథా రచయిత అట్టాడ అప్పలనాయుడు, నవ మల్లెతీగ సంపాదకులు కరిమి శ్రీహరిరావు, కవి డాక్టర్ కె.జి.వేణు, అంబేద్కర్ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అధ్యపకులు డాక్టర్ కె.ఉదయ్‌కిరణ్, తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సభకు ఆత్మీయులు, రచయితలు, మేధావులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మొదటి జాబితాలో ముగ్గురికే

- టిడిపి అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు
- రాష్ట్ర, జిల్లా పార్టీ అధ్యక్షులకు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యేకు మొదటి లిస్టులో చోటు

టిడిపి తరుపున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఆ పార్టీ అధినేత చంద్రబాబు శనివారం ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన పార్టీల తరుపున పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాలో జిల్లా నుంచి ముగ్గురికే చోటు దక్కింది. జిల్లాలో ఎనిమిది నియోజక వర్గాలకు గాను టెక్కలి, ఆమదాలవలస, ఇచ్ఛాపురం నుంచి పోటీచేసే అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులకు తొలి జాబితాలో చోటు దక్కింది. టెక్కలి నుంచి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు, ఆమదాలవలస నుంచి కూన రవికుమార్ పోటీ చేయనున్నారు. ఇచ్ఛాపురం నుంచి సిటింగ్ ఎమ్మెల్యే బెందాళం అశోక్ పేరును అధిష్టానం ప్రకటించింది. మరో ఐదు నియోజవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. అభ్యర్థుల ప్రకటనలో ఆయా నియోజకవర్గాల్లో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి.



ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి, టెక్కలి, ఇచ్ఛాపురం, ఆమదాలవలస

టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలి నుంచి మూడో పర్యాయం ఎన్నికల బరిలో దిగనున్నారు. 2009లో టెక్కలి నియోజకవర్గం పునర్విభజన జరిగిన నేపథ్యంలో మొదటిసారిగా పోటీ చేసిన అచ్చెన్నాయుడు అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కీర్తివేషులు కొర్ల రేవతిపతి చేతిలో అపజయం పాలయ్యారు. రేవతిపతి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో కొర్ల భారతి చేతిలో ఓటమి చవిచూశారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి వైసిపి అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి పేరాడ తిలక్‌పై విజయం సాధించారు. టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి వైసిపిలో ఎటువంటి మార్పులు చోటు చేసుకోకపోతే, 2014లో మాదిరిగానే దువ్వాడతో పోటీ పడనున్నారు.

జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ విప్ కూన రవికుమార్ నాలుగో పర్యాయం ఆమదాలవలస నుంచి బరిలో దిగనున్నారు. 2009 ఎన్నికల్లో తొలిసారి ఎమ్మెల్యే పోటీ చేసిన ఆయన ఓటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొడ్డేపల్లి సత్యవతి చేతిలో ఓటమి చవిచూశారు. 2014లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి... వైసిపి తరుపున పోటీ చేసిన ప్రస్తుత శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాంపై విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన స్పీకర్ సీతారాంలో చేతిలో ఓటమి చెందారు. 2024 ఎన్నికల్లో వైసిపి తరుపున ఎవరు పోటీ చేస్తారనేది ఇప్పటికీ ఇంకా స్పష్టత రాలేదు. శాసన స్పీకర్ తమ్మినేనికే సీటు కేటాయిస్తారంటూ ఆయన అనుకూలవర్గం, అభ్యర్థిని మారుస్తారంటూ వ్యతిరేకీయులు ప్రచారం చేస్తున్నారు. పార్టీ అధిష్టానం జాబితాను ప్రకటించిన తర్వాత కూన రవికుమార్‌కు ఎవరు ప్రత్యర్థి అనేది తేలనుంది

ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను పేరు పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఆయన ఇక్కడ నుంచి టిడిపి తరుపున నాలుగో సారిబరిలో దిగనున్నారు. మొదటి సారి 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్తు రామారావుపై విజయం సాధించారు. ఆ తర్వతా 2019 ఎన్నికలో మరోసారి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగి వైసిపి అభ్యర్థి పిరియా సాయిరాజ్‌ను ఓడించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఈ సారి ఎలాగైనా వైసిపి జెండా ఎగురవేయాలని భావిస్తున్న వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిని ఇటీవల మార్చింది. పిరియా సాయిరాజ్ స్థానంలో ఆయన సతీమణి పిరియా విజయను బరిలో దింపాలని యోచిస్తున్నట్లు తెలిసింది. మహిళా అభ్యర్థిని పోటీలో నిలపడం ద్వారా విజయం సాధించాలని భావిస్తోంది. వైసిపి ఇన్‌ఛార్జిలో ఎటువంటి మార్పులు చేయకపోతే పిరియా విజయ వైసిపి తరుపున పోటీ చేసే అభ్యర్థి కానున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

వైసిపి పేదల ప్రభుత్వం

పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

వైసిపి పేదల ప్రభుత్వం, సిఎం జగన్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని పశు సంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని గోవిందపురం, ఉద్దానం గోపీనాథపురం, అమలపాడు, పెద్దమురాహారిపురం సచివాలయం భవనాలు, పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు పనులు, రూ.1.50 కోట్లతో నిర్మించిన బిటి రోడ్డు, రైతు భరోసా కేంద్రాలను శనివారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగసభలో మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని అన్నారు. పేదలు ఆత్మాభిమానంతో తమ పిల్లలను గౌరవ ప్రథమంగా కార్పొరేట్లకు ధీటుగా నిలిచే ప్రభుత్వ బడులకు పంపిస్తున్నారు. దీనికి కారణం వైసిపి ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడు రెండు పర్యాయాలు పని చేసిన ఆయన జిల్లాకు ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థనైన తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు. ఎంపీ పదవి రైల్వే స్టేషన్లలో బెంచిల ఏర్పాటుకు పరిమితమైందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అబద్దాల మేనిఫెస్టోతో ఎన్నికలు కోసం సిద్దమయ్యాడని విమర్శించారు. టిడిపి నాయకులు గ్రామాల్లోకి వచ్చినప్పుడు వారిని నిలదీయాలని కోరారు. వలసల నివారణకు, ఉద్యోగ కల్పనకు మూలపేట పోర్టు ఉపయోగపడుతుందని, దేనిపనులు సెరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలో చాలా బిటి రోడ్లు వైసిపి హయాంలో ప్రారంభించామని తెలిపారు. వైసిపి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడు తూ చంద్రబాబు మాయ మాటలు నమ్మి గతంలో ప్రజలు మోసపోయారని, ఇప్పుడు అటువంటి అవకాశం టిడిపికి ఇవ్వకుడదాని అన్నారు. గౌతు శిరీషకు పేదల కష్టాలపై అవగాహన లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పాలిన శ్రావణి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పాలిన శ్రీనివాసరావు, సర్పంచ్‌లు పాలిన రమ్యచిరంజీవి, కర్ని శ్రీను, దున్ను రత్నం బాలరాజు, గోరకల విశ్వనాథం, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు దువ్వాడ మధుకేశ్వరరావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు దున్న వీరాస్వామి, పాలిన ఉమామహేశ్వరరావు, మద్దిల హరినారాయణ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

అధిక మొత్తంలో ఇసుక నిల్వలు

కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో అధిక మొత్తంలో ఇసుక నిల్వలు చేయాలని కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైన్స్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, గ్రౌండ్ వాటర్, సెబీ, రెవెన్యూ, రవాణా శాఖల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 12 రిచ్‌లు లైన్ డిపార్ట్‌మెంట్‌తో ఫీజుబిలిటీ పొందిన తర్వాత ఇసుక రీచ్‌లకు పర్యావరణానికి సంబంధించిన అన్ని అనుమతులు పొందడానికి ముందుగా సమీక్ష నిర్వహించి అనుమతులు పొందామన్నారు. అనుమతులు పొందిన తర్వాత న్యూ కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారికి అప్పగించడానికి అనుమతులు ఇచ్చారని చెప్పారు. జిల్లాలో అన్ని ఇసుక స్టాక్ పాయింట్స్ ఇసుక నిల్వలు చేయాలన్నారు. సమావేశంలో జెసి ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి సిహెచ్.రంగయ్య, ఎడిషనల్ ఎస్‌పి ప్రేమకాజల్, జిల్లా భూగర్భ గనులశాఖ అధికారి ఎస్.కె.వి.సత్యనారాయణ, ఇరిగేషన్ ఎస్‌ఇ సుధాకర్, డిటిసి అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, పొల్యూషన్ బోర్డు కంట్రోల్ అధికారి రామారావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ అధికారి జాన్ బెన్వర్, టెక్కలి భూగర్భ గనుల శాఖ అధికారి ఫణిభూషన్‌రెడ్డి, శ్రీకాకుళం, నరసన్నపేట, ఎచెర్ల మండల తహాశీల్దార్లు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నియమావళి

జెడ్‌పి సిఇఒ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి డి.వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంసిసి నోడల్ అధికారులు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనీలు, ఎంపిడిఒలు, అన్ని మండలాల స్టేషన్‌హౌస్ ఆఫీసర్లతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఫిర్యాదులు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, సి-విజిల్, సువిధ తదితర అంశాలపై మొదటి దశ శిక్షణా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, వీడియో వీయింగ్, అకౌంటింగ్ బృందాలు, ఖర్చుల పరిశీలకులను జిల్లాలలోని ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేశామన్నారు. రిటర్నింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ... ఎన్నికల విధులు కేటాయించబడిన సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తప్పనిసరిగా లిఖిత పూర్వక సమాధానం అందించాలని, ఎన్నికల ప్రచార సంబంధిత సమావేశాలు, ర్యాలీలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల నుంచి సువిధ యాప్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో వచ్చే దరఖాస్తులను పరిశీలించి ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ఎప్పటికప్పుడు అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవ రావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో, వీడియోలను పరిశీలించి ఎంసిఎంసి (మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ) ధ్రువీకరించాలన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ రూపంలో వచ్చే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. అలాగే పెయిడ్ న్యూస్ విషయంలో ఎంసిఎంసి కమిటీ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్దేశాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. సోషల్ మీడియా, ఇ-పేపర్లు, కేబుల్ నెట్‌వర్క్‌తో సహా టివి, రేడియో ఛానెల్‌లు, ఆడియో-వీడియో డిస్‌ప్లేలు, సినిమా హాళ్లు, ఇంటర్నెట్ ఆధారిత మీడియా, వెబ్‌సైట్‌ల ద్వారా ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలను మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ పర్యవేక్షిస్తుందని చెప్పారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేతస్థాయి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్ చేస్తున్న నగదు, బంగారం వివరాలు, అప్పీల్ చేయాల్సిన అంశాలను తెలియజేస్తూ రశీదు తప్పనిసరిగా అందించాలని ముఖ్య ప్రణాళిక అధికారి ప్రసన్నలక్ష్మి తెలిపారు. సీజ్ చేసిన బంగారం, నగదు రూ.పది లక్షల కంటే తక్కువ విలువైదని అయితే వెంటనే జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌నకు అప్పగించాలన్నారు. రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేస్తే ఐటి అధికారులకు అప్పగించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో సీజ్ చేయబడిన నగదు, బంగారం, మద్యం, ఇతర విలువైన ఆభరణాల గురించి మీడియాకు సమాచారం అందించాలన్నారు. సంబంధిత వ్యక్తులు చేసిన అప్పీల్ అనంతరం విడుదల చేసే నగదు వివరాలు సైతం అందించాలని, సంబంధిత వివరాలతో నిర్ణీత నమూనాలో నివేదిక సమర్పించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ ఆర్.వెంకట్రామన్, ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ ఎన్.బాలాజీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్‌పి సిఇఒ వెంకటేశ్వరరావు

ప్రతికూల పిల్లలకు ఉచిత విద్య

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విద్యా హక్కు చట్టాన్ని అనుసరించి 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న అనాథలు, హెచ్‌ఐవి బాధితులు, వికలాంగులైన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, ఓసి తరగతుల పిల్లలకు వారి నివాస సమీప ప్రాంతంలో ఉన్న స్కూళ్లలో ఉచిత విద్య అందించనున్నట్టు సమగ్ర శిక్షా అభియాన్ ఎపిసి డాక్టర్ రోణంకి జయప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐబి/సిబిఎస్‌ఇ/ఐసిఎస్‌ఇ/స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న అన్ని ప్రయివేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశం కల్పించడానికి 25 శాతం కోటా కింద ఉచిత విద్య అందిస్తున్నామని అన్నారు. ఈ నెల 23 నుంచి వచ్చే నెల 14 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థుల ఆధార్, ప్రాథమిక వివరాలతో https://cse.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత గ్రామ సచివాలయం మండల విద్యావనరుల కేంద్రం, సంబంధిత పాఠశాల నుంచి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులైన విద్యార్థులకు లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయింపు ఉంటాయని అన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితా వివరాలను సంబంధిత పాఠశాలలో చూడవచ్చన్నారు. ఇతర వివరాలకు టోల్ ఫ్రీ నంబరు 18004258599ను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తుదారులు ప్రస్తుత చిరునామా ధ్రువీకరణకు తల్లిదండ్రుల ఆధార్ కార్డు, ఓటరు కార్డు, రేషన్ కార్డు, భూమి హక్కుల పత్రం, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ జాబ్ కార్డు, పాస్ పోరు, /డ్రైవింగ్ లైసెన్స్ విద్యుత్ బిల్లు, రెంటల్ అగ్రిమెంట్ కాపీ, జనన ధ్రువీకరణ పత్రం పొందుపర్చాలన్నారు.

ఆర్‌టిసి అద్దెబస్సులకు టెండర్లు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్



విజయ్‌కుమార్

జిల్లాలో అద్దె ప్రాతిపదికన 32 బస్సులను సరఫరా చేయడానికి ఔత్సాహిక ఆపరేటర్ల వద్ద నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల ఆపరేటర్లు https://www.mstcecommerce.com/eprocn నందు రిజిస్టర్ చేసుకుని, ఈ నెల 21 నుంచి మార్చి 6 సాయంత్రం 5 గంటల లోపు టెండర్ల ప్రక్రియలో పాల్గొన వచ్చన్నారు. రివర్స్ టెండరింగ్ ప్రక్రియ వచ్చేనెలా 14 ఉదయం 10 గంటల నుంచి అదే రోజు సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. శ్రీకాకుళం-విజయవాడ సూపర్ లగ్జరీ, శ్రీకాకుళం-విజయవాడ అల్ట్రా డీలక్స్, శ్రీకాకుళం - విశాఖ మార్గంలో 6, పలాస-విశాఖ మార్గంలో 3 అల్ట్రా డీలక్స్, శ్రీకాకుళం - విజయనగరం మార్గంలో 4, శ్రీకాకుళం-పాలకొండ మార్గంలో 2, ఇచ్ఛాపురం - విశాఖపట్నం మార్గంలో 4 ఎక్స్‌ప్రెస్ బస్‌లు, శ్రీకాకుళం - విశాఖపట్నం మార్గంలో 2 అల్ట్రా పల్లెవెలుగు, శ్రీకాకుళం - సాలూరు మార్గంలో 1, శ్రీకాకుళం - బత్తిలి మార్గంలో 5, టెక్కలి - పలాస (వయా పూండి) మార్గంలో 2, శ్రీకాకుళం - పలాస మార్గంలో 1, టెక్కలి - శ్రీకాకుళం (వయా సంతబొమ్మాళి) మార్గంలో 1 పల్లెవెలుగు బస్‌లు అవసరమన్నారు. ఈ బస్సుల శ్రీకాకుళం 1వ డిపోకి 11, శ్రీకాకుళం 2వ డిపోకి 12, టెక్కలి డిపోకి 6, పలాస డిపోకి 3 బస్సులను కేటాయించినట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు http//apsrtc.ap.gov.inను సందర్శించాలన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త అజెండా

శ్రీకాకుళం అర్బన్ : ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి సరికొత్త ప్రజా మేనిఫెస్టో తయారు కావాలని ఉత్తరాంధ్ర చర్చా వేదిక కో కన్వీనర్ భీశెట్టి బాబ్జి అన్నారు. నగరంలోని ఎన్‌జిఒ హోమ్‌లో లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు పంచాది రాంబాబు అధ్యక్షతన వివిధ రంగాల ప్రజా సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పనిచేయాల్సిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ సొంత అభివృద్ధి కోసమే పనిచేస్తున్నా రని అన్నారు. కొత్త పరిశ్రమలు తేవాలని, ఉన్న పరిశ్రమలు పనిచేయాలని, వలసలు నిరోధించాలని కనీసం అలోచన మన నేతల్లో లేదని అన్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో సాగు, తాగునీటి ప్రాజెక్టులు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, తోటపల్లి, వంశధార, రెండో దశ, గజపతినగరం బ్రాంచ్ కాలువ, వంశధార, నాగావళి అనుసంధానం, మహేంద్ర తనయా రిజర్వాయరు, మడ్డువలస రెండో దశ, తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్టు పనులు, ఉత్తరాంధ్రలో వ్యవసాయం అస్తవ్యస్తంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీల ప్రకారం వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు బీచ్ సాండ్‌ని అమ్మేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసిందని మండిపడ్డారు. సమావేశంలో బి.జగదీష్, బి.గౌరీశంకర్, బి.జానకిరామ్, జె.బాలరాజు, లక్ష్మణ్, యు.శివతేజ, సుప్రజారౌతు, రవితేజ, చిన్మయరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాబ్జీ

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ జ్ఞానసువర్ణరాజు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్



జ్ఞానసువర్ణరాజు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సేవకులని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి ఉద్యోగీ కృషి చేయాలని శాశ్వత లోక్ అదాలత్ (ప్రజా ప్రయోజన సేవలు) చైర్మన్ జి.జ్ఞానసువర్ణరాజు జిల్లా అధికారులకు సూచించారు. శాశ్వత లోక్‌అదాలత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన హైలెవెల్ కమిటీ సమావేశం శనివారం న్యాయ సేవా సదన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రయోజన సేవలకు భంగం వాటిల్లితే, ఆ వ్యక్తి శాశ్వత లోక్ అదాలత్‌ను ఆశ్రయించ వచ్చన్నారు. వచ్చిన కేసులను శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ తీర్మానించి, సమస్యను బట్టి సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సమస్య లేకుంటే కేసును ముగిస్తామని తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేసులు వేయడానికి ఎటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఎటువంటి కేసులనైనా రెండు నెలల్లో పరిష్కారమవుతుందని, సివిల్ కోర్టుల్లో మాదిరిగా ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన అవసరం ఉండబోదని అన్నారు. ఇరువర్గాల వాదనలతో సమస్య పరిష్కరిస్తామన్నారు. ఇటువంటి వ్యవస్థపై అధికారులు మరింత శ్రద్ధ వహించి, ఆయా శాఖాధికారుల నుంచి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గృహ నిర్మాణ సంస్థ, రెవెన్యూ, ప్రజా రవాణా సంస్థ, నగర పాలక సంస్థ, తపాలా, బ్యాంకింగ్, ఉపాధిహామీ, నీటి సరఫరా, పారిశుధ్యం, విద్య, భీమా, వైద్య సేవలు, విద్యుత్, టెలిఫోన్ తదితర సేవలు సమాజంలోని పౌరులకు పక్కాగా అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ అధికారులపై శాఖలు, సంస్థల్లోని లోపాలు కారణంగానే కోర్టును ఆశ్రయిస్తారని, అటువంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు, పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి కామేశ్వర్‌చంద్ర పాత్ర రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి బి.టి.వి.రామారావు పాల్గొన్నారు.

ఆశావహుల నిరీక్షణ... ఇన్‌ఛార్జిలకు టెన్షన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి



టిడిపిలో మూడు బెర్త్‌లు ఖరారయ్యాయి. ఆయా నియోజకవర్గాల్లో ఇరుపార్టీల నుంచి ఆశావహులు లేకపోవడం, అభ్యర్థులపై వ్యతిరేక ఉండకపోవడంతో ఎక్కడా ఎటువంటి అసమ్మతి తలెత్తలేదు. అంతా ఊహించినట్టే టెక్కలి నుంచి టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు బరిలో దిగనున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్ ఆమదాలవలస నుంచి పోటీ పడనున్నారు. ఇచ్ఛాపురం సిటింగ్ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కూ తొలి జాబితాలో చోటుదక్కింది. మరో ఐదు నియోజవర్గాలకు సంబంధించిన అభ్యర్థుల పేర్లను ప్రకటించాల్సి ఉంది. తదుపరి జాబితా టిడిపికి అసలు సిసలైన పరీక్ష ఎదురు కానుంది. ఫలితంగా పార్టీ అధిష్టానం ప్రస్తుతం వాటి జోలికి వెళ్లలేదు. దీంతో ఆయా నియోజకవర్గాల టిడిపి శ్రేణుల్లో టెన్షన్ నెలకొంది. శ్రీకాకుళం, పాతపట్నం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో పార్టీలో ఆశావహులు టిక్కెట్లపై ఆశలు పెట్టుకున్నారు. నియోజకవర్గాల్లో పోటాపోటీ కార్యక్రమాలతో టిక్కెట్ల కోసం ప్రయత్నిస్తూ వస్తున్నారు. ఆశావహులకు రాష్ట్ర పార్టీకి చెందిన పార్టీ పెద్దలే లోపాయికారిగా మద్దతు పలకడంతో గ్రూపుల పోరు ముదిరిపాకాన పడ్డాయి. సీనియర్లను తప్పించే వ్యూహంలో భాగంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జిలపై జనంలో తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు సృష్టించడం, వ్యతిరేక గ్రూపులను ప్రోత్సాహించడంతో తీవ్ర విబేధాలు పొడచూపాయి. ముఖ్యంగా శ్రీకాకుళం నియోజకవర్గంలో ఇది ఎక్కువగా కనిపిస్తోంది. పాతపట్నం, ఎచ్చెర్లలోనూ అదే పరిస్థితి నెలకొంది. నరసన్నపేటలో బగ్గు రమణమూర్తికి వ్యతిరేకంగా బగ్గు లక్ష్మణరావు పేరును కొత్తగా తెరపైకి తీసుకొచ్చారు. ఒక్క పలాస మినహా నాలుగు నియోజకవర్గాల్లో అసమ్మతి, గ్రూపుల పోరు నెలకొంది. టిడిపి ప్రకటించే తదుపరి జాబితా కోసం అటు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, ఆశావహులు తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. జాబితా ప్రకటన తర్వాత కచ్చితంగా అసమ్మతి బయట పడనుంది. నియోజకవర్గాల్లో పోటాపోటీ కార్యక్రమాలతో ఒకరిపై కత్తులు దూసుకుంటున్న నాయకులు తమకు కాకుండా వేరే వ్యక్తికి టిక్కెట్ ఇస్తే రగిలే అసమ్మతి మంటలను ఆర్పడం టిడిపి అధిష్టానానికి అసలు సిసలైన పరీక్ష ఎదురుకానుంది. పలాసలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌతు శిరీషకు వ్యతిరేకంగా గ్రూపుల పోరు లేకపోయినా మొదటి జాబితాలో పేరు లేకపోవడం కొంత చర్చనీయాంశంగా మారింది. వైసిపి నుంచి జనసేనలో చేరిన ప్రముఖ వైద్యుడు దానేటి శ్రీధర్ పలాస నుంచి జనసేన కోటాలో పలాస నుంచి పోటీ చేయనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో మొదటి జాబితాలో రావాల్సిన పలాస పేరు ప్రస్తుతం వెయిటింగ్ లిస్టులోకి వెళ్లింది. దానేటి శ్రీధర్‌కే టిక్కెట్ ఇస్తే నియోజకవర్గ పార్టీ శ్రేణులు దీనిని జీర్ణించుకోవడం కష్టమే.

వైసిపిలోనూ టిక్కెట్ల పంచాయతీ ఉంది. ఇటీవల జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌పై బాహాటంగానే నియోజకవర్గ నాయకులు అసమ్మతి వెళ్లగక్కారు. నరసన్నపేటలో మళ్లీ కృష్ణదాస్‌కు ఇస్తే తాము సహకరించబోమని తేల్చి చెప్పేశారు. పార్టీ తన నిర్ణయాన్ని మార్చుకోపోతే భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తాంటూ ఆల్టిమేటం సైతం జారీ చేశారు. ఎచ్చెర్ల, పాతపట్నం నియోజవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉంది. జగన్ ముద్దు... ఎమ్మెల్యే వద్దు అంటూ ఆయా నియోజకవర్గాల్లో అసమ్మతివర్గం రోడ్డెక్కారు. ఆమదాలసలస నియోజకవర్గంలోనూ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం తీరుపై తీవ్ర ఆగ్రహంతో లోలోన రగిలిపోతున్నారు. ప్రస్తుతం ఆయా నియోజకవర్గాల్లో ప్రశాంతంగా ఉన్నట్లు కనిపిస్తున్నా... వైసిపి జాబితా వెలవరించిన మరుక్షణం అసమ్మతి బయట పడనుంది. ఎన్నికల్లో గెలుపు గుర్రాలు, టిక్కెట్ల కేటాయింపుల్లో వైసిపి, టిడిపిలు పూర్తి తలమునకలయ్యాయి. జిల్లా అభివృద్ధి, విభజన చట్టం హామీల అమలు వంటి అంశాలను విస్మరించారు. ఈ నేపథ్యంలో రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సిపిఎం ఇటీవల జిల్లా సమగ్రాభివృద్ధిపై సదస్సును నిర్వహించింది. వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి వంటి అంశాలకు సంబంధించి కొన్ని ప్రత్యామ్నయాలను సూచించింది. ప్రజల ముందుకు వాటిని తీసుకువెళ్లాలని నిర్ణయించింది. ఎన్నికల్లో వాటిని ఎజెండాగా మార్చడం ద్వారా జిల్లా సమగ్రాభివృద్ధి కాంక్షిస్తోంది. సిపిఎం చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ప్రజలు అభినందిస్తున్నారు.


చెరువు మెట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి- నరసన్నపేట

మేజర్ పంచాయతీ గాంధీ నగర్ వద్ద రూ.3 లక్షలతో నిర్మించిన సంత చెరువు మెట్లను జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర బిసిసెల్ జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి ఆరంగి మురళీధర్, జెడ్‌పిటిసి చింతు అన్నపూర్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, సర్పంచ్ బురెల్ల శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, వైస్ ఎంపిపి పాగోటి రాజారావు, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, మాజీ ఎఎంసి చైర్మన్ చీపురు కృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీడీ చిట్టిరాజు

'ఉపాధి' పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి- జి.సిగడాం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో శనివారం ఉపాధి పనులపై మండలస్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 31 పంచాయతీల్లో రూ.17.67 కోట్లతో 1697 పనులు చేపట్టారు. గ్రామాల్లో ఈ పనులకు సంబంధించి ఇటీవల సిఆర్‌పిలు, డిఆర్‌పిలు ఇంటింటికి వెళ్లి గ్రామాల్లో సభలను నిర్వహించి వేతనదారుల ద్వారా పనులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించారు. గ్రామాల్లో వేతనదారులు ఇచ్చిన సమాచార నివేదికను గ్రామాల వారిగా సామాజిక తనిఖీలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ చిట్టిరాజు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇవ్వరాదని, తప్పుడు మస్టర్లకు తావివ్వరాదని, వేతనదారులకు పనికితగ్గ వేతనం గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎపిడి లోకేష్, ఎపిఒ చోళ్ల సత్యన్నారాయణ, ఇసి గెదెల పురుషోత్తం, సిఆర్‌పిలు, డిఆర్‌పిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్రసహాయకులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.


ఎమ్మెల్యే అశోక్‌కు మిఠాయి తినిపిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి- కవిటి

ఇచ్ఛాపురం నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా బెందాళం అశోక్‌ను మూడోసారి అధిష్టానం ప్రకటించడంపై నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి నాయకులు హర్షాతిరేఖాలు వ్యక్తం చేశాయి. కవిటి మండలం రామయ్యపుట్టుగలో ఎమ్మెల్యే నివాసం వద్ద టిడిపి నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే నివాసం వద్దకు చేరుకుని ఎమ్మెల్యే అశోక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేకు మిఠాయిలు తినిపించి బాణసంచా కాలుస్తూ నృత్యాలు చేశారు.

పాత పెన్షన్ కొనసాగించాలి

ప్రజాశక్తి- కవిటి


వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని జనసేన మేనిఫెస్టోలో పెట్టాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు జనసేన నాయకుడు లోళ్ల రాజేష్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిపిఎస్‌తో కొన్ని లక్షల మంది ఉద్యోగులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టేలా పాత పెన్షన్ పథకం అమలు చేస్తూ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారికి పెన్షన్, గ్రాడ్యూటీ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మురళీ కృష్ణ, జానకిరావు పాల్గొన్నారు.

26న అనంతపురంలో రాష్ట్ర పునర్నిర్మాణ సభ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్


పరమేశ్వరరావు

అనంతపురం న్యూటౌన్ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 26న రాష్ట్ర పునర్నిర్మాణ సభ నిర్వహిస్తున్నట్టు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు తెలిపారు. నగరంలోని ఇందిరా విజ్ఞాన భవన్‌లో శనివారం మాట్లాడారు. రాష్ట్ర విభజన సమయంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి చట్టబద్ధమైన హామీలు లిఖితపూర్వకంగా ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ, ప్రస్తుత కేంద్ర బిజెపి ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తే విభజన హామీల్లో ఉన్న ప్రత్యేక హోదా, విశాఖలో ప్రత్యేక రైల్వే జోన్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక సాయం వంటి హామీలు నెరవేరుతాయన్నారు. వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్రకు తీరని అన్యాయం చేశారన్నారు. నేటికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వలసలను నివారించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందని, అందులో భాగంగా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ పోరాట సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.


మాట్లాడుతున్న ఈశ్వరరావు

'వైసిపిది అసమర్థ పాలన '

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

వైసిపి అసమర్థ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిజెపి విజయనగరం జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) అన్నారు. ప్రజాపోరు యాత్రలో భాగంగా మండలం నారువ పంచాయితీలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జీరు గురునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు మోదీ నిరంతరం శ్రమిస్తుంటే ఆంధ్రలో మాత్రం దారుణమైన పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రజాపోరు యాత్ర జిల్లా కో-కన్వీనర్ పివి రత్నం, అసెంబ్లీ ప్రోగ్రాం కన్వీనర్ గొర్లె శ్రీహరి, జిల్లా అధికార ప్రతినిధి పతివాడ పైడినాయుడు, జిల్లా కార్యదర్శి మన్నె సురేష్ కుమార్, జిల్లా ఫిషర్మెన్ సెల్ కన్వీనర్ కొమర లక్ష్మణ్ పాల్గొన్నారు.

జగన్‌తో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన ఘనత సైకో రెడ్డికే దక్కుతుందని టిడిపి జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కూన రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని కట్యాచార్యులపేటలో మాజీ సర్పంచ్ వైసిపి నాయకులు పైడి జగన్నాథరావుతో పాటు మరో 15 కుటుంబాలు రవికుమార్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. రవికుమార్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్ రెడ్డిని ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలు వైసిపి పాలనతో విసుగుచెంది ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, జగన్ రెడ్డికి బుద్ధి ఎప్పుడు చెబుదామా అని ఎదురు చూస్తున్నారన్నారు. రానున్నది టిడిపి, జనసేన ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని అన్నారు. రాష్ట్రంలోనూ నియోజకవర్గంలో అభివద్ధి కుంటుపడిందని రహదారులను


సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం చేస్తున్న కళా వెంకటరావు

నిర్మించుకోలేని ప్రభుత్వం వైసిపి అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నూక రాజు, సనపల ఢిల్లేశ్వరరావు, తమ్మినేని చంద్రశేఖర్, బొడ్డేపల్లి గౌరీపతి, అన్నెపు భాస్కరరావు, గొండు రమణ పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రానుందని, టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని యువ నాయకులు గొండు శంకర్ అన్నారు. శనివారం విశాఖ ఎ కాలనీ పార్టీ కార్యాలయంలో శంకర్ ఆధ్వర్యంలో 30 మంది మహిళలు టిడిపిలో చేరారు. కళింగ వైశ్య మహిళా సంఘం కార్యదర్శి కోరాడ పద్మావతి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ టిడిపిలో ప్రజలు స్వచ్ఛందంగా చేరుతున్నారని, రాష్ట్ర భవిష్యత్ బాగుపడాలంటే టిడిపిని గెలిపించాలన్నారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో సానివాడ సర్పంచ్ ఆర్.రమణమూర్తి, మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, బొల్ల నాగేంద్ర యాదవ్, బుర్రి మధు, రాయి కిరణ్, శ్రీనివాసు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జి.సిగడాం: మండలం సీతంపేట పంచాయతీ నుంచి మాజీ సర్పంచ్ వల్లూరు వరహల నాయుడు, ఖండాపు పాపినాయుడు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకటరావు సమక్షంలో వైసిపి నుంచి


ఆమదాలవలస : పార్టీలోకి ఆహ్వానిస్తున్న రవికుమార్

టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, ఖండాపు చిన్న, మక్క చిన అప్పలనాయుడు, టంకాల మౌలీశ్వరరావు, పైల రామకృష్ణ నాయుడు, నక్క మురళీ పాల్గొన్నారు.

లావేరు: టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ప్రజలు చంద్రబాబునాయుడు కోసం ఎదురు చూస్తున్నారని పోలిట్ బ్యూరో సభ్యులు, ఎచ్చెర్ల ఇన్‌ఛార్జి కిమిడి కళావెంకటరావు అన్నారు. శనివారం గురుగుబిల్లి, రావివలస గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనపోస్టులో పొందుపర్చిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అరాచక ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో తరిమికొట్టాలన్నారు. ఈ సందర్భంగా గురుగుబిల్లిలో దొండపాటి వెంకటరావు, బాలకృష్ణ మల్లేశ్వరరావు కుటుంబాలకు చెందిన 29 మంది వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరికి కళా వెంకటరావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, ఎచ్చెర్ల మాజీ ఎఎంసి చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, కూనపల్లి దామోదరరావు, బాడిత లక్మణరావు, చిట్టిబాబు, ఇజ్జు బాబూరావు, వెంకట రామారావు పాల్గొన్నారు.

రూ.50 లక్షల ఎంపీ ల్యాండ్ నిధుల అందజేత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని ఎన్‌టిఆర్ మున్సిపల్ స్కూల్‌లో ఎంపీ ల్యాండ్ నిధులతో నిర్మించనున్న తిలక్ హాల్‌ను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అధికారులను కోరారు. నగరంలోని ఎన్‌టిఆర్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో పూర్వవిద్యార్థుల ఆధ్వర్యాన నిర్మించిన తిలక్‌హాల్ భవన నిర్మాణానికి ఎంపీ, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిలక్ హాల్ నిర్మాణాన్ని మూడు నెలల్లో పూర్తి చేయాలని చెప్పారు. జిల్లా చరిత్రలో ఎన్‌టిఆర్ మున్సిపల్ స్కూల్ ఘనత దేదీప్యమానమని తెలిపారు. ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు రాజకీయ నేతలు, ఉన్నత ఉద్యోగులుగా, డాక్టర్లుగా, లాయర్లుగా ఉన్నారని చెప్పారు. జిల్లా భవిష్యత్ తీర్చిదిద్దిన ఖ్యాతి ఎన్‌టిఆర్ మున్సిపల్ హైస్కూల్‌కు ఉందన్నారు. కరోనా సమయంలో ఈ భవన నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరుకు అంగీకరించారని, ప్రస్తుతం పెరిగిన ఖర్చు దృష్ట్యా రూ.50 లక్షలు అవసరం కాగా, ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.50 లక్షలు అందించామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పాఠశాలకు అదనంగా ఏడు గదులు మంజూరు చేశారన్నారు. జిల్లాలోని ఎందరో ఉన్నత స్థితిలో స్థిరపడ్డారంటే ఆనాడు ఈ స్కూల్‌లో నేర్చుకున్న పాఠాలేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ తమీమ్


మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

అన్సారియా, ఇంజినీరు పొగిరి సుగుణాకర్, ఎన్‌టిఆర్ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు వి.జి.కె.మూర్తి, ప్రధాన కార్యదర్శి జామి భీమశంకర్, కోశాధికారి జెఎస్ఎస్ ప్రకాష్, ఉపాధ్యక్షులు పేర్ల కామరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలమురళి, ప్రిన్సిపాల్ సిహెచ్.దేవదత్తానంద్, సిహెచ్.వరప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, జెఎంఆర్ రాజా, టిపిఒ ఉమామహేశ్వరరావు, కిల్లాన ఫాల్గుణరావు, డాక్టర్ శేషగిరి, ఢిల్లీ భాస్కర్ పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యంపై గరం గరం

ప్రజాశక్తి- పలాస


మాట్లాడుతున్న చైర్మన్ గిరిబాబు

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఇంజినీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇటువంటి అధికారులను పక్కన పెట్టుకోవడం వల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోవడం లేదని ఇంజినీరింగ్ అధికారులపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్ గుజ్జు జోగారావు మాట్లాడుతూ సమావేశానికి ఇంజినీరింగ్ అధికారులు హాజరు కావడం లేదని, ఇంజినీరింగ్ అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహించక పోవడంతో వార్డుల్లో పనులు జరగకపోవడంతో ప్రజలకు సమాధానం చెప్పలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై చైర్మన్ గిరిబాబు స్పందిస్తూ కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేస్తే పనిచేయని ఇంజినీరింగ్ అధికారులను ప్రభుత్వానికి సరెండర్ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. డిఇ మెడికల్ సెలవు, ఎఇ గత 10 పది రోజులుగా ఎవరి అనుమతి లేకుండా సెలవు పెట్టడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కౌన్సిలర్ పప్పల ప్రసాద్ మాట్లాడుతూ బోర్లు ఇతరాత్రా సామాగ్రి కొనుగోలుకు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చూపిస్తున్నారని, సామాగ్రి కొనుగోలు చేయకుండా నిధులు వెచ్చిస్తున్నట్లు, సామాగ్రి కొనుగోలు చేయడంలో అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తుయన్నారు. దీనిపై చైర్మన్ స్పందిస్తూ సామాగ్రి కొనుగోలు, వినియోగంపై రిజిస్టర్ మెంటైన్ చేసి సభ్యులకు అందించాలని అధికారులకు అదేశించారు. సమావేశంలో కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, శర్వాన గీత, బోర చంద్రకళ, బల్ల రేవతి, అంబటి మాధురి, సనపల సింహాచలం, బెల్లాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాదిగల ద్రోహి సిఎం జగన్

ప్రజాశక్తి- ఆమదాలవలస


మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

రాష్ట్రంలో మాదిగలను నట్టేట ముంచిన మాదిగ ద్రోహి సిఎం జగన్మోహన్ రెడ్డి అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. శనివారం పట్టణంలో ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో నిర్వహించిన మాదిగ సామాజిక వర్గ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు మాదిగలకు అనుకూలంగా వ్యవహరించడం ద్వారా మాదిగలకు 22 వేల ఉద్యోగాలు వచ్చాయన్నారు. చంద్రబాబుతో పాటు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా మాదిగ పోరాట సమస్యలపై, ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ప్రస్తుత సిఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో మాదిగల సమస్యలపై ఇచ్చిన అర్జీలను బుట్ట దాఖలు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో మాదిగలందరూ ఏకతాటిపైకి వచ్చి జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు లోపింటి తేజేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు లోపింటి నారాయణరావు, నాయకులు టింగరాజు, రాడ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో సర్కారీ వైద్యం


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రజలకు అందుబాటులో సర్కారీ వైద్యం తీసుకురావడమే సిఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురంలో రూ.2 కోట్ల 30 లక్షలతో స్వర్గీయ కిల్లి వెంకట అప్పలనాయుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ ఆస్పత్రి భవనానికి ఎకరం భూమిని సరుబుజ్జిలి ఎంపిపి కెవిజి సత్యనారాయణ వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, సేద్యం రాష్ట్ర ప్రభుత్వానికి మూడు కళ్లు వంటివని స్పష్టం చేశారు. సర్కారీ వైద్యసేవలు సామాన్య ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ముందుగా సుమారు రూ.75 లక్షలతో జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి ట్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపిపి ప్రతినిధి కెవిజి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి శివానంద బాబు, పిఎసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్, జిల్లా బిసి సెల్ డైరెక్టర్ మూడడ్ల రమణ, మండల మహిళా అధ్యక్షురాలు బొడ్డేపల్లి చామంతమ్మ పాల్గొన్నారు.

చంద్రబాబు సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- కొత్తూరు

ఈ నెల 26న జరగనున్న రా కదలిరా కార్యక్రమంలో చంద్రబాబునాయుడు పాల్గొంటారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి అన్నారు. శనివారం నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రా కదలిరా కార్యక్రమ నియోజకవర్గ పరిశీలకులు, మాజీ మంత్రి కోండ్రు మురళి మోహన్, టిడిపి మాజీ అధ్యక్షులు చౌదరి నారాయణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ పాల్గొన్నారు.

టెక్కలి : టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు జిల్లాకు రానున్న సందర్భంగా నిర్వహించనున్న ద్విచక్రవాహన ర్యాలీని విజయవమతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి కోరారు. మండలంలో భూరగాం, అయోధ్యాపురం, శాసనాం పంచాయతీ పరిధిలో పలు గ్రామాల్లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్మాడ నుంచి ర్యాలీ ప్రారంభం కానుందన్నారు. ఈయనతో పాటు పార్టీ నాయకులు హనుమంతు రామకృష్ణ, చాపరగణపతి, మెండ దమయంతి, మట్ట పురుషోత్తం, పోలాకి షణ్ముఖరావు, గండి చంద్రరావు,


కొత్తూరు : మాట్లాడుతున్న వెంకటరమణ

కోళ్ల లవకుమార్, దల్లి ప్రసాద్‌రెడ్డి, రెయ్యి ప్రీతీష్‌చంద్, పెదరట్టి మణి పాల్గొన్నారు.

పొందూరు : ఈనెల 26న శ్రీకాకుళంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నిర్వహించనున్న రా కదలిరా సభను విజయవంతం చేయాలని ఆమదాలవలస నియోజకవర్గం పరిశీలకులు, చోడవరం టిడిపి ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య పిలుపునిచ్చారు. శనివారం టిడిపి కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షులు సిహెచ్ రామ్మోహన్‌తో కలిసి విలలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు. ఆమదాలవలస నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కూన రవికుమార్‌ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ముగిసిన జాతర మహోత్సవాలు

ప్రజాశక్తి- పోలాకి

మండల కేంద్రంలో ఈ నెల 20న ఆలయ ధర్మకర్తలు టంకాల శ్రీరాములు భవానీ, పల్లి రాజు భవానీ ఆధ్వర్యంలో ప్రారంభమైన జాతర మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరిరోజు ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, వైసిపి నాయకులు దర్శించుకున్నారు. అదేవిధంగా టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు, ఆర్ త్రినాథరావు, సర్పంచ్ మజ్జి రమణమ్మ, లక్ష్మి నారాయణ, ఎంపిటిసి ప్రతినిధి తూలుగు అశోక్ కుమార్ పాల్గొన్నారు.


పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గ్రూప్-2 పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి- పలాస

కాశీబుగ్గలో విద్యా వాహిని, సూర్యతేజ, శ్రీచైతన్య, ఎస్‌బిఎస్‌వైఎం, అక్షర జూనియర్ కళాశాలలో ఆదివారం 1918 మంది విద్యార్థులు గ్రూప్-2 పరీక్షలు రాయనున్నారని తహశీల్దార్ ఎస్.వి.వి.ఎస్ నాయుడు తెలిపారు. పరీక్ష కేంద్రాలను తహశీల్దార్‌తో పాటు డిపిఒ టి.వెంకటేశ్వరరావు పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ప్రభుత్వ చెరువు ఆక్రమణ

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలో కర్లెమ్మ రెవెన్యూ పరిధిలో ఉన్న సేర్వే నెంబర్ 304లో ఉన్న 4.59 ఎకరాల విస్తీర్ణం గల రామన్న దొర చెరువు ఎగువు భాగంలో ఉన్న రైతు దుర్గశి రామకృష్ణ చేపల చెరువును నిర్మాణం చేసే క్రమంలో చెరువును ఆక్రమించారని తహశీల్దార్ ఎం.వి.ప్రసాద్‌కు శనివారం రైతులు ఫిర్యాదు చేశారు. చెరువు ఆక్రమణతో దిగువనున్న రైతులకు సాగునీరుందక ఇబ్బందులకు గురవుతారని, ఆక్రమణపై సర్వే చేసి ఆక్రమణను తొలగించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో కర్నెన గోవిందరావు, బెవర జోగినాయుడు, చోడవరపు జోగినాయుడు, గోవిందరావు, రాము, ఉపేంద్ర, పి.రోజా, కె.రామారావు, లక్మణరావు, కృష్ణారావు ఉన్నారు.

గురుకులానికి ఇన్వెర్టర్ వితరణ

నందిగాం: స్థానిక అంబేద్కర్ బాలికల గురుకులానికి పలాసకు చెందిన ప్రముఖ వైద్యులు టి.బాలకృష్ణ ఇన్వెర్టర్‌ను వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి తరానికి మార్గదర్శకులుగా నిలవాలన్నారు. అలాగే గురుకుల సిబ్బంది గ్రైండర్‌ను అందించారు

జర్నలిస్టు రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి

ప్రజాశక్తి- నందిగాం

మహిళల రక్షణ కోసం నిర్భయ, ఎస్‌సి, ఎస్‌టిల కోసం ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం తెచ్చినట్లు నిరంతరం ప్రజల సమస్యల కోసం పనిచేస్తున్న పాత్రికేయుల రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టం తేవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు బోకర నారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడు ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై, కర్నూల్‌లో ఈనాడు కార్యాలయంపై దాడులు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే ఈ దౌర్జన్యకారులపై రౌడీ షీట్లు తెరిచి జిల్లా బహిష్కరణలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి- కొత్తూరు

మండలం పారాపురం గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్, మాజీ ఎంపిటిసి కుంచాల నూకరాజు శనివారం శ్రీకాకుళం నుంచి తన స్వగ్రామానికి స్కార్పియో వాహనంతో వస్తుండగా మెట్టూరు వద్ద కారు అదుపుతప్పి తుప్పల్లోకి దూసుకు పోవడంతో తీవ్ర గాయాలవ్వడంతో స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించి కొత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. అయితే కారులో ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ అవ్వడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

ఉపాధ్యాయునికి నోటీసులు

ప్రజాశక్తి- పొందూరు


నోటీసు అందజేస్తున్న పోలీసులు

ఈనెల 27న విజయవాడలో జరగనున్న మహాధర్నాకు హాజరుకారాదంటూ మండలం తాడివలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్నకు శనివారం పోలీసులు నోటీసులు అందించారు. సెక్షన్ 149 సిఆర్‌పిసి ప్రకారం ముందస్తు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు ముందస్తు నోటీసులు ఇచ్చి ఉక్కుపాదం మోపడం తగదన్నారు. తూతూ మంత్రంగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఐదేళ్లుగడుస్తున్నా పిఆర్‌సి బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేసి ఉద్యోగులను దగా చేశారన్నారు. ఈ నెల 27న జరిగే మహాధర్నాను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.

నేడు విద్యుత్ బిల్లుల స్వీకరణ

శ్రీకాకుళం : ఈ నెల 25న ఆదివారం సెలవు అయినా విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం అన్ని కలెక్షన్ కౌంటర్లు తెరవడునని ఎపిఇపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ నాగిరెడ్డి కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిని వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


భూ పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

భూ పట్టాల పంపిణీ

ప్రజాశక్తి- రణస్థలం

స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలం మెంటాడ పంచాయతీకి చెందిన పేద కుటుంబాలు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు పంటలు పండించుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో మెంటాడ సర్పంచ్ ప్రతినిధి ఆర్.ఎస్.రెడ్డి, వైసిపి నాయకులు బాకి అర్జున్ రెడ్డి, కాకి గురయ్య, కొయ్య అప్పలస్వామి, సువాడ లక్ష్ము, దుక్క సన్యాసి, ముక్కు లక్ష్మణ, వెంపాడ సూర అప్పన్న, బాకి ఇంద్ర, మునకాల రాము పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సునీల్ కుమార్

దళితవాడను పంచాయతీగా చేసే వారికే ఓటు

ప్రజాశక్తి- లావేరు

రాష్ట్రంలో దళితవాడలను గ్రామ పంచాయతీలుగా చేయాలని, అలా చేస్తామన్న పార్టీలకే దళితులు ఓట్లు వేయాలని ఎఐఎం వ్యవస్థాపక అధ్యక్షులు ఎపి ఫైర్ సర్వీసులు డిజి పివి సునీల్ కుమార్ అన్నారు. శనివారం గుమ్మాడాంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి కావస్తున్నా దళితవాడలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో తైక్వాండో శ్రీను, రాంబాబు, సుత్తి సంతోష్, ఉప సర్పంచ్ దుర్గశి ధర్మారావు, ఎంపిటిసి జగ్గూరోతు తవిటినాయుడు, ముప్పిడి శ్రీరాములు, నాగం కనకరాజు పాల్గొన్నారు.


రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

పిల్లలవలసలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- పొందూరు

మండలం పిల్లలవలసలో సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఆధ్వర్యంలో శనివారం రాగోలు జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 87 మందికి వైద్యపరీక్షలను నిర్వహించి, 16 మందిని ప్రత్యేక వైద్యపరీక్షలకు ఎంపిక చేశారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి పాల్గొన్నారు.

బోర్లుకు మరమ్మతులు

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని తుడ్డలిలో శనివారం గ్రామ సర్పంచ్ అంపిలి గణపతిరావు బోర్లుకు మరమ్మతులు చేయించారు. గత కొన్నాళ్లుగా గ్రామంలో ఉన్న రెండు బోర్లు మరమ్మతులకు గురయ్యాయని సర్పంచ్ తెలిపారు. ప్రస్తుతం వేసవికాలం ప్రారంభం కావడంతో నీటిఎద్దడిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా తన సొంత ఖర్చుతో బోర్లను మరమ్మతులు జరిపించినట్టు సర్పంచ్ తెలిపారు.


మరమ్మతులు చేస్తున్న మెకానిక్



ఉద్యోగులను సత్కరిస్తున్న శ్రీనివాసరావు, రోటరీ సభ్యులు

సేవలే గుర్తింపునిస్తాయి

ప్రజాశక్తి- సోంపేట

పట్టణంలో ప్రజాసేవ చేసేందుకు ఏర్పాటుచేసిన రోటరీ క్లబ్ 51వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివిధ శాఖల నుంచి ఉత్తమ ప్రభుత్వ సేవకులను గుర్తించి ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. శనివారం పట్టణంలో రోటరీ క్లబ్ ఆవరణలో ఒకేషనల్ సర్వీస్ అవార్డ్స్ నిర్వాహకుల ఆధ్వర్యంలో విశ్రాంత రోటరీ గవర్నర్ పిడిజి కిషోర్ కుమార్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పి.దినేష్ కుమార్ పాల్గొన్నారు. సోంపేట, కంచిలి, కవిటి మండలాల పరిధిలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న వారిని గుర్తించి సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత రోటరీ గవర్నర్ పిడిజి కిషోర్ కుమార్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.


రైతులకు సూచనలిస్తున్న జగన్మోహనరావు

సస్యరక్షణ చర్యలతో తెగుళ్ల నివారణ

ప్రజాశక్తి- కవిటి

సస్యరక్షణ చర్యలు పాటించి తెగుళ్లు, పురుగుల బారి నుంచి పంటలు కాపాడుకోవాలని సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహనరావు సూచించారు. ఇద్దివానిపాలెం, కవిటి గ్రామాల్లో రాగులు, వరి పంట పొలాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రాగులు పంటలో అగ్గి తెగుళ్లకి అధిక తేమ ఉండి, రాత్రి ఉష్ణోగ్రతలు హెచ్చు తగ్గులు ఉన్నపుడు ఉధృతి ఎక్కువగా ఉంటుందన్నారు. దీని నివారణ కోసం లీటరు నీటికి 1గ్రాము కార్బెండిజం లేదా 0.6 గ్రాముల ట్రైసైక్లోజోల్ పిచికారి చేయాలని సూచించారు. అలాగే గులాబీ రంగు కాండం తొలిచే పురుగు లార్వాలు కాండాన్ని తొలచి లోపలి భాగాల్ని తినటంతో మొవ్వు చనిపోయి తెల్ల కంకులుగా మారతాయని తెలిపారు. వీటి నివారణకు లీటరు నీటికి క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీటర్లు కలిపి పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు రైతులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న సూర్యచంద్రరావు

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఓ మంచి పుస్తకం మంచి స్నేహితునితో సమానమని, ప్రతిఒక్కరూ విద్యార్థి దశ నుంచే పుస్తకాలు చదవడాన్ని అలవాటుగా మార్చుకోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కింతలి సూర్యచంద్రరావు పిలుపునిచ్చారు. కళాశాల గ్రంథాలయంలో లైబ్రేరియన్ పి.లక్ష్మీప్రసన్న భారతి ఆధ్వర్యాన శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. దీనిని ప్రారంభించి మాట్లాడుతూ కళాశాలలో ఎన్నో విలువైన పుస్తకాలు ఉన్నాయని, విద్యార్థులకు పుస్తకాల విలువ తెలిసినప్పుడే వాటిపై మమకారం పెరుగుతుందని అన్నారు. గ్రంథాలయంలోని పలు పుస్తకాలను అధ్యాపకులతో కలిసి పరిశీలించారు. ప్రిన్సిపాల్ సూచనల మేరకు డిగ్రీ చదువుతున్న ప్రతి గ్రూపు/క్లాసు నుంచి విద్యార్థినులు రోజూ లైబ్రరీకి హాజరై పుస్తకాలు చదివేలా షెడ్యూల్‌ను తయారు చేస్తున్నామని లైబ్రేరియన్ పి.ఎల్.పి.భారతి వెల్లడించారు. అందుబాటులో ఉన్న పుస్తకాలు, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న సాంకేతికతను గురించి వివరించారు. గ్రంథాలయాన్ని విద్యార్థినులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకర్ నారాయణ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ చింతాడ కృష్ణారావు, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ ఎస్.పద్మావతి పాల్గొన్నారు.

జై భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా మోజేష్‌రాజు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జై భారత్ నేషనల్ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాకుళానికి చెందిన పైడి మోజేష్ రాజు నియమితులయ్యారు. ఈ మేరకు విజయవాడలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో అధ్యక్షుడు వి.వి.లక్ష్మీనారాయణ నియామకపత్రాన్ని అందజేశారు. ఆయనతో పాటు రాష్ట్ర కార్యదర్శి ఎం.అరుణ, రాష్ట్ర అధికార ప్రతినిధులు అశ్వని, బి.విజయలక్ష్మి, ఎన్‌టిఆర్ జిల్లా కన్వీనర్ బి.సత్య వసుంధర పాల్గొన్నారు.

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి


కవిటి : మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి పరీష్ కుమార్



బూర్జ : మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మణి

కవిటి: పని ప్రదేశాల్లో, సమాజంలో తమకు ఎదురయ్యే సమస్యలను (లైంగిక, భౌతిక) స్త్రీలు ధైర్యంగా ఎదుర్కోవాలని కవిటి, ఇచ్ఛాపురం మండలాల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, ఇచ్ఛాపురం జూనియర్ సివిల్ జడ్జి పి.పరీష్ కుమార్ సూచించారు. సిహెచ్‌సిలో మండల పరిధిలోని ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలతో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సమాజంలో స్త్రీకి ప్రత్యేక స్థానం ఉందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా వైద్య సేవలు అందిస్తున్న ఆశాలు, ఎఎన్‌ఎంల వద్దకు నిరంతరం ఎంతోమంది మహిళలు వస్తుంటారని, వారిలో చాలామంది తమ సమస్యలు వీరి దృష్టికి తీసుకువస్తారన్నారు. ఆ విధంగా తమ వద్దకు వచ్చిన సమస్యలను ఆశాలు, ఎఎన్‌ఎంలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో స్త్రీలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని, వారికి తోడ్పాటు అందిస్తే మరింత మెరుగైన సమాజ నిర్మాణానికి నాంది పలికిన వారమవుతామన్నారు. సదస్సులో సిహెచ్‌సి సూపరింటిండెంట్ డా రాంజీ, సీతయ్య రెడ్డి, డి.కృష్ణమూర్తి, రమణయ్య రెడ్డి, భగవాన్ దాస్, బెందాలం వేణు, మురళీ, ప్రేమలత దేవి, న్యాయవాదులు, వైద్యులు పాల్గొన్నారు.

బూర్జ: మండలంలోని వైకుంఠపురంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఆమదాలవలస కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి ఆధ్వర్యంలో అరెస్టులు, న్యాయ సహాయానికి సంబంధించిన విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ సభ్యులు, ఎస్ఐ ప్రసాద్, వైకుంఠపురం సర్పంచ్ బొడ్డేపల్లి వెంకట సత్యం, ఎంపిటిసి కరణం కృష్ణం నాయుడు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కోర్టు కానిస్టేబుల్ రమేష్ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మహిళలు వేధింపులకు గురైతే అధికారులకు ముందుగా సమాచారం ఇవ్వాలని, అధికారులు చర్యలు చేపడతారని లేని యెడల న్యాయ స్థానాలకు, న్యాయ సేవా సంస్థలకు సమాచారమిస్తే జైలు శిక్షలు, జరిమానాలు విధించబడతాయని జూనియర్ సివిల్ జడ్జ్ బిఎంఆర్. ప్రసన్న లత అన్నారు. శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఇంట బయట సంయమనం చేసుకుంటూ వారి విధులను నిర్వహిస్తారన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యాప్ అందుబాటులో ఉందని, ఈ యాప్ ద్వారా అందరూ వారి సమస్యలపై దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మార్చి 9న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తామన్నారు. తహశీల్దార్ పి.లచ్చన్న పాత్రుడు, న్యాయవాదులు సంఘం కార్యదర్శి వెలమల అప్పలనాయుడు, వైకెపి డిఆర్‌డిఎ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీరాములు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు లక్ష్మి, మండల గ్రామీణ సంఘాల కో-ఆర్డినేటర్లు, గ్రామీణ మహిళా పోలీసులు పాల్గొన్నారు.


కోటబొమ్మాళి : మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్న లత


పొందూరు : మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌జడ్జి జ్యోత్స్న

పొందూరు: విద్యార్థులు న్యాయపరమైన చట్టాలు, అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్‌జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. స్థానిక సిస్టమ్ కళాశాలలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై అవగాహన లేక చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా కొంతమంది విద్యార్థులు తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. సిస్టమ్ కళాశాల అధినేత మొదలవలస మోహనరావు, న్యాయవాదులు వై.వి. బ్రహ్మాజీ, రామ్మోహన్, రాము, విజయ్‌కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానం

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి పంచాయతీ పరిధి మెట్టవీధికి చెందిన చిలుకు కన్నయ్య నేత్రాలను శనివారం దానం చేశారు. కొద్ది నెలల నుంచి కన్నయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. సీనియర్ కార్యకర్తగా ఉన్న కన్నయ్య రెండు పర్యాయాలు పంచాయతీ వార్డు మెంబర్‌గా గెలిచారు. కన్నయ్య మరణ వార్త తెలుసుకున్న టెక్కలి ప్రజా చైతన్య కళా సమితి నిర్వాహకులు మల్లారెడ్డి పద్మనాభం, దూసి ఆంధ్రాస్టాలిన్ ఆధ్వర్యంలో కన్నయ్య కుటుంబ సభ్యులను ఒప్పించి నేత్ర వైద్యురాలు సుజాత పర్యవేక్షణలో కన్నయ్య నేత్రాలను సేకరించారు. అనంతరం కన్నయ్య అంత్యక్రియలు నిర్వహించారు. కన్నయ్య నేత్రాలు దానం చేయడం పట్ల ఆయన కుటుంబసభ్యులకు కళాసమితి నిర్వాహకులు చిలుకు కృష్ణారావు, ఉత్తరకవాటం గణపతి, మూలతాతయ్య, బమ్మిడి కృష్ణారావు అభినందించారు.


పరామర్శిస్తున్న ధర్మాన

పలువురికి పరామర్శ

శ్రీకాకుళం రూరల్: మండలంలోని పలువురు నాయకుల కుటుంబాలను రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు శనివారం పరామర్శించారు. జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్ మార్పు ధర్మారావు సోదరుడు మార్పు బాబ్జీ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. శాలిహుండం వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త సుగ్గు మధురెడ్డి మాతృమూర్తి వమరవెల్లి సర్పంచ్ సుగ్గు లక్ష్మీబాయి ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు


దీక్షల్లో పాల్గొన్న ఆటో యూనియన్ సభ్యులు

ప్రజాశక్తి- కవిటి

తమజాతి గుర్తింపు, తమ భవిష్యత్ భరోసా కోసం బెంతు ఒరియాలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 59వ రోజుకు చేరుకున్నాయి. అందులో భాగంగా శనివారం దీక్షలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తమజాతికి గుర్తింపు లేకపోవడంతో విద్యార్థుల ఉన్నత చదువులు, నిరుద్యోగుల ఉపాధి గాల్లోపెట్టిన దీపంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తమ జాతి ప్రభుత్వ పథకాలకు కూడా దూరమవుతుందని తెలిపారు. అందుకే తమ జాతికి గుర్తింపు, తమ బిడ్డల భవిష్యత్‌కు భరోసా దక్కేవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సుమన్, జయసేన్, గోపి, ఆటో యూనియన్ సభ్యులు మేఘానాథ్, దుదిష్టి, భిమ్మో, జోయో పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగ భద్రత సర్క్యులర్‌ను అమలు చేయాలి

ఇయు రాష్ట్ర అధ్యక్షులు దామోదరరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం తర్వాత ఉద్యోగులందరికీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించి నేరుగా జీతాలు చెల్లిస్తున్నప్పటికీ గతంలో ఉద్యోగులకు ఉన్న అలవెన్స్‌లు, ఇన్ సెంటివ్ స్కీములను తొలగించారని, వాటిని తిరిగి ఉద్యోగులకు చెల్లించి ఉద్యోగ భద్రత కోసం ఇచ్చిన సర్క్యులర్ మెమోను యాతాతథంగా అమలు చేయాలని ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేశారు. శ్రీకాకుళం ఆర్‌టిసి బస్టాండ్ వద్ద గల ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గూనాపు త్రినాథ్ అధ్యక్షతన శ్రీకాకుళం 1, 2 డిపో ఉద్యోగులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విలీనం అనంతరం నిలుపుదల చేసి ఓవర్టైమ్ డ్యూటీ (ఒటి) అలవెన్స్‌లను జీతంతో చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. మహిళా కండక్టర్లకు ప్రతినెలా ఇచ్చే హెల్త్ అలవెన్స్‌ను రూ.200లు, మెంటినెన్స్ సిబ్బందికి ఇచ్చే టెక్నికల్ అలవెన్స్ రూ.200 తొలగించిన వాటిని తిరిగి అమలు చేయాలన్నారు.



మాట్లాడుతున్న దామోదరరావు

అందు కోసం ఎంప్లాయీస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఆర్‌టిసి ఇయు రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పి.భానునూర్తి మాట్లాడుతూ ఆర్‌టిసిలో కొంతమంది అధికారులు ఇష్టానుసారంగా పనిష్మెంట్లు ఇస్తున్నారని అన్నారు. అందులో భాగంగా గతంలో పోరాటం చేస్తే ఉద్యోగ భద్రత కోసం సర్క్యులర్ ఇచ్చారని, కానీ, దీనిని అమలు చేయలేదని అన్నారు. సమావేశంలో ఇయు విజయనగరం జోన్ జోనల్ కార్యదర్శి బాసూరి కృష్ణమూర్తి, ఎస్.అప్పారావు, ఎస్.ఎస్.ఆర్.శర్మ, కొర్లాం గణేశ్వరరావు, కార్యదర్శి దశరథుడు, శ్రీకాకుళం 1, 2 డిపోల నాయకులు జి.బి.మూర్తి, ఎస్.రమణ, జి.ఆర్.కృష్ణ. కె.బాబూరావు, లలితకుమారి, వనజాక్షి పాల్గొన్నారు.

హెచ్‌ఐవి మహమ్మారిని తరిమికొడదాం


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామారావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

హెచ్‌ఐవి, ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని హెచ్‌పిఎన్‌డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తమ్మినేని రామారావు పిలుపునిచ్చారు. నగరంలోని స్థానిక హెచ్‌పిఎన్ డిగ్రీ కళాశాలతో పాటు, భారతి ఐటిఐ శిక్షణా సంస్థలో ఎపి శాక్స్ సహకారంతో జిల్లా హెచ్‌ఐవి నివారణ, నిర్మూలన సంస్థ సలహా మేరకు చక్రపాణికళా బృందం వారిచే అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్‌ఐవి, ఎయిడ్స్, టిబి, రక్తదాన అవశ్యకత గురించి వివరించారు. కొత్తకోట రవీంద్ర మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని కొనియాడారు. ఎల్‌డబ్ల్యూఎస్ జిల్లా రిసోర్స్ పర్సన్ హనుమంతు నాగభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. అందరూ ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల బృందం పాజిటివ్ నెట్‌వర్క్ సిబ్బంది, వైసిబి పియుపి ఎం.శ్రీదేవి, శారద, రమణ పాల్గొన్నారు.

ప్రతిభా ప్రస్థానంలో జూనియర్ కళాశాల

ప్రజాశక్తి- పలాస

క్రమశిక్షణ, అంకితభావం, ప్రణాళికాబద్ధమైన బోధనతో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రతిభా ప్రస్థానాన్ని సాగిస్తుందని ప్రిన్సిపాల్ బాడ వెంకట మోహన్ విద్యార్థులకు హితవు పలికారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పదోతరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఉత్తమ భవిష్యత్ కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలన్నారు. గతంలో ప్రతిభ, జగనన్న ఆణిముత్యాలు పురస్కారాలను కళాశాల విద్యార్థులు అందుకున్నారని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం టి.చిట్టిబాబు, పీడీ పి.తవిటయ్య, కళాశాల అధ్యాపకులు హనుమంతు రామ్మోహన్ దొర, శ్రీనివాసరావు, కె.కేశవరావు, ఎస్.యుగంధర్, బి.ప్రసాదరావు, టి.వాసుదేవరావు, ఎన్.జయప్రకాష్ ఆచారి, ఎ.ఝాన్సీ, భవాని, కె.మధుబాబు పాల్గొన్నారు.


అవగాహన కలిగిస్తున్న అధికారులు

విద్యుత్ ఆదాపై అవగాహన

ప్రజాశక్తి- సోంపేట

మండలంలో జింకిభద్ర పంచాయతీ కార్యాలయంలో వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ బీమా పథకం కింద జె.పాల్ సంస్థకు చెందిన ప్రతినిధులు రైతులతో సమావేశం నిర్వహించి విద్యుత్ ఆదాపై అవగాహన కల్పించారు. ఉచిత విద్యుత్ మోటార్లు కలిగిన రైతులు సరైన సమయంలో పంటకు తగ్గ విద్యుత్‌ను వాడకం వల్ల నీరు ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ సాహుకారి జానకిరావు, వార్డు సభ్యులు తామాడ సూర్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ తామడ జానకి, సచివాలయ కన్వీనర్ పొకల శంకరరావు, జె.పాల్ కంపెనీ ఫీల్డ్ మానిటర్ గిరిబాబు, సర్వేయర్లు రోజా, శేఖర్ పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యాత్రికులు

కనితివూరులో అన్నదానం

ప్రజాశక్తి- నందిగాం

మండలం కనితివూరులో కొత్తమ్మ తల్లి గ్రామదేవత 21వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కుంకుమ పూజలు, ప్రత్యేక హోమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వందలాదిమంది యాత్రికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం వైసిపి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పి.తిలక్, ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, జెడ్‌పిటిసి భార్గవి, గ్రామస్తులు పాల్గొన్నారు

ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రింటర్స్ డే వేడుకలను శనివారం నగరం సూర్యమహల్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రింటింగ్ పితామహుడు జోహన్నస్ గుటెన్ బర్గ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. పవన్ ఛారిటబుల్ ట్రస్టు, కళింగ కోమటి సంఘం సంయుక్తంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరసవల్లి ట్రస్టు బోర్డు సభ్యులు నెమలిపురి కోటేశ్వరరావు, కళింగ కోమటి సంఘం వర్కింగ్ ప్రెసిడెంటు కోరాడ రమేష్, బాబ్జి, టౌన్ ప్రింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పొడుగు శ్రీనివాస్, సెక్రెటరీ రఘురాం, ట్రెజరర్ రాజేష్, సభ్యులు కిషోర్, వెంకటేష్, సుధాకర్ పాల్గొన్నారు.


జ్ఞాపికను స్వీకరిస్తున్న బొత్స ఝాన్సీ

అరసవల్లి సందర్శన

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని విజయనగరం మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ శనివారం సందర్శించారు. ఆమెకు ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతించారు. అనంతరం స్వామి సేవల్లో పాల్గొన్న ఆమెకు శీర్వచనం అందజేశారు. అనంతరం అనివేటి మండపంలో ఆమెకు స్వామి వారి శేషవస్త్రాలను, జ్ఞాపికను ఇఒ డి.ఎల్.వి.రమేష్‌బాబు అందజేశారు.